ఆంధ్రజ్యోతి హైదరాబాద్ ఆదివారం, 3 మార్చి, 2013




సమావేశంలో మాట్లాడుతున్న విక్కీ హార్ట్

## కొయ్య, తోలు బొమ్మలాటలపై డాక్యుమెంటరీ

బర్కత్‌పుర: భారతీయ జానపద కళల్లో కొయ్య, తోలుబొమ్మలాటలకు విశిష్ట స్థానం ఉంది. ప్రపంచీకరణ నేపథ్యంలో బొమ్మలాటలకు ఆదరణ లేకపోవడంతో ఆ వృత్తిని నమ్ముకున్న కుటుంబాలు జీవనోపాధిలేక వేరే వృత్తిలో చేరిపోతున్నారు. ఈ కళలకు జీవం పొయ్యడానికి బ్రిటన్‌కు చెందిన హార్ట్ ఇన్ మీడియా వ్యవస్థాపకురాలు విక్కీహార్ట్ నడుం బిగించారు. వీటి ఇతి వృత్తంగా డాక్యుమెంటరీ రూపకల్పనకు నగరానికి వచ్చిన విక్కీహార్ట్ శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆ విశేషాలను వెల్లడించారు. స్ఫూర్తి థియేటర్ వ్యవస్థాపకురాలు పద్మిని, రంగరాజన్‌తో కలిసి మాట్లాడారు. "మ్యాజిక్ ఇన్ అవర్ హ్యాండ్స్" పేరుతో కొయ్య, తోలు బొమ్మలాటలపై 60 నిమిషాల నిడివిగల డాక్యుమెంటరీని రూపొందిస్తున్నట్లు తెలిపారు.

**Andhra Jyothi March 3, 2013 Sunday Hyderabad**

## Protect Traditional Wooden and Leather Puppetry

In Indian art forms, 'Leather Puppetry and Wooden String Puppetry' occupy a special place. With modernization Puppetry has lost its importance. Traditional puppeteers have given up giving puppet performances and have taken up other occupations for survival. Ms. Vicky Hart from Britain said she has a special interest towards Puppetry. Her visit to Hyderabad is to come out with her second documentary film on Puppetry-she said at a press meet at Press Club, Basheerbagh. Sphoorthi Theatre Director, Padmini Rangarajan also shared dais and expressed her views. "Magic in our Hands" a 60 min documentary film by Vicky Hart is on Progress.